జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
మంగళవారం | 23 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 7



## దేవీ నవరాత్రి ఉత్సవాల మండపాల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**పోలీస్ కమిషనర్ సునీల్**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.పోలీస్ శాఖ మహిళలు బతుకమ్మ ఆడేటు వంటి ప్రాంతాల్లో,దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ,పెట్రోలింగ్,విజబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వేడుకలు జరిగే అన్ని ప్రాంతాలలో

మిగతా 2 లో...



## ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే
# ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

- **ముదిగొండ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం**

**ముదిగొండ( ప్రజా జ్యోతి )సెప్టెంబర్ -22:** ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సాయంత్రం డిప్యూటీ సీఎం ముదిగొండ మండలంలో పర్యటించి యడవల్లి గ్రామంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులకు, యడవల్లి లక్ష్మీపురం గ్రామంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, యడవల్లి ఎస్సీ కాలనీలో 68 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మాదాపురం ఎస్సీ కాలనీలో 31 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, 12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, ముదిగొండ గ్రామం ఎస్సీ కాలనీలో 59.50లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర నియోజకవర్గం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకునే దిశగా కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. శాశ్వత అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామానికి మౌళిక వసతులను పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, నియోజకవర్గ ప్రజల కోరికలు అవసరాలు దృష్టిలో పెట్టుకుని

మిగతా 2 లో...



## ప్రణాళికబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

- **మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రధాన రోడ్ల విస్తరణకు మార్కింగ్ చేయాలి**
- **ఖాళీ స్థలాల పరిశుభ్రత బాధ్యత యాజమాన్యాలు తీసుకోవాలి**
- **ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మం అభివృద్ధి చేసేందుకు చర్యలు**
- **ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 12వ డివిజన్ లో పెట్ పార్క్, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగరం అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు

మిగతా 2 లో...

## సింగరేణి ఉద్యోగులకు ప్రాఫిట్ బోనస్ ప్రకటనలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి

- **సంస్థ ప్రాఫిట్ కు కృషి చేసిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే**



**సత్తుపల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్రానికి కొంగుబంగారంగా ఉండే సింగరేణి సంస్థ 2024 – 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగరేణి సంస్థ , రాష్ట్ర ప్రభుత్వం ప్రాఫిట్ వివరాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం హైదరాబాద్ సెక్రెటరీయేట్లో ప్రకటించారు. సింగరేణి సంస్థ లో వచ్చిన లాభాలలో ఉద్యోగులకు

మిగతా 2 లో...

## ప్రాధాన్యత క్రమంలో జాతీయ రహదారుల భూసేకరణ పూర్తి చేయాలి

- **సీఎం రేవంత్ రెడ్డి**
- **జాతీయ రహదారులపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రాధాన్యత క్రమంలో జాతీయ రహదారుల భూసేకరణ పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి సీఎం, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర సిఎస్ కె.రామకృష్ణారావు,ఉన్నతాధికారులతో కలిసి జాతీయ రహదారుల అంశంపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీసీలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.హైదరాబాద్ రీజనల్

మిగతా 2 లో...

# జాతీయ రహదారుల అభివృద్ధికి తక్షణ చర్యలు అవసరం

- రాజమార్గానికి సేవా,అనుసంధాన మార్గాలు నిర్మించండి
- సీఎం రేవంత్ ని కోరిన మంత్రి తుమ్మల
- ప్రధాన సమస్యలపై సీఎంకు మంత్రి తుమ్మల లేఖ
- రహదారుల అవసరాల దృష్ట్యా ప్రాధాన్యత కల్పించండి
- ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్డు కల్పించండి
- ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు 7 కిమీటర్ల అను సందానించాలి
- జగ్గయ్యపేట కొత్తగూడెం నేషనల్ హైవే మంజూరుకు మంత్రి వినతి
- రహదారుల నిర్మాణంతో పరిశ్రమలు, పర్యాటక రంగం అభివృద్ధి
- కలెక్టర్లు నేషనల్ హైవే అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ను లేఖ ద్వారా కోరిన తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జిల్లాలో జాతీయ రహదారి అభివృద్ధి, అనుసంధాన రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లాలో రవాణా సౌకర్యాల మెరుగుదల,పారిశ్రామిక పురోగతికి రహదారుల విస్తరణ,అనుసంధానంతో సాధ్యమవుతుందని తక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో కలెక్టర్లు,నేషనల్ హైవే అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో లేఖ ద్వారా ఈ అంశాలను తుమ్మల ప్రస్తావించారు. రహదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్ ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి లకు మంత్రి తుమ్మల లేఖలను అందించారు. పలు కీలక అంశాలను వివరించారు.ఖమ్మం–దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే (జాతీయ రహదారి)కి ఖమ్మం నియోజకవర్గ పరిధిలో రెండు వైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల కోరారు.ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు పూర్తి అయ్యేలా ఖమ్మం – కొరివి రోడ్డు నుండి నూతన కలెక్టరేట్ అమరావతి నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే వరకు 7 కిలోమీటర్ల రహదారిని. రింగ్ రోడ్ కు అనుసంధానంగా తక్షణం మంజూరు చేయాలని సీఎంను కోరారు.జగ్గయ్యపేట–కొత్తగూడెం వయా బోనకల్, వైరా, తల్లాడ నేషనల్ హైవే ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ కేంద్రానికి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ రహదారులు పూర్తి చేస్తే ఖమ్మం జిల్లాలో పరిశ్రమలకు,వాణిజ్యానికి, పర్యాటక రంగాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా భద్రాచలం, పాల్వంచ,మణుగూరు, అశ్వాపురం వంటి పారిశ్రామిక పట్టణాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం భద్రాద్రి రామాలయం కొత్త శోభ సంతరించుకొని ఉందని పేర్కొన్నారు. అలాగే పలు ప్రముఖ పుణ్యక్షేత్రాలు సులభంగా అనుసంధానమవుతాయని పేర్కొన్నారు. దీంతో ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి గణనీయమైన ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు.అదేవిధంగా సారపాక నుండి కాలేశ్వరం వరకు వయ అశ్వాపురం.ఏటూరి నాగారం జాతీయ రహదారిని మంజూరు చేయాలని. బూర్గంపాడు నుండి జంగారెడ్డిగూడెం వరకు వయ ములకలపల్లి. దమ్మపేట వరకు నూతన జాతీయ రహదారిని మంజూరు చెయ్యాలని కోరినారు.రహదారుల విస్తరణ,బైపాస్ అనుసంధానం, కొత్త నేషనల్ హైవే మంజూరుపై దృష్టి సారించాలని మంత్రి తుమ్మల కోరారు. ప్రజా రవాణా, పరిశ్రమలు, పర్యాటక రం గాల అభివృద్ధి కోసం ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ కేంద్రానికి పంపితేనే ప్రాంతీయ ప్రజలు నిజమైన లాభం పొందుతారని మంత్రి అభిప్రాయపడ్డారు.రహదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సీఎం రేవంత్ తక్షణ ప్రాధాన్యతనిస్తూ చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

## ప్రాధాన్యత క్రమంలో జాతీయ రహదారుల భూసేకరణ పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

రింగ్ రోడ్డు,హైదరాబాద్ విజయవాడ ఎన్.హెచ్. 65 ఆరు లైన్ల రోడ్డు పనులు, హైదరాబాద్ నుంచి అమరావతి, మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్, హైదరాబాద్–డిండి ఎన్ హెచ్ 765 నాలుగు లైన్ల రోడ్డు,ఎన్.హెచ్.163 మన్నెగూడ సెక్షన్ 4 లైన్ల రోడ్డు, హైదరాబాద్ – మంచిర్యాల కారిడార్ 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడర్ పనులపై సీఎం సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్.హెచ్. అధికారులు, రాష్ట్ర అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతీయ రహదారులకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన జాతీయ రహదారులకు మొదటి ప్రాధాన్యతగా భూ సేకరణ పూర్తి చేయాలని అన్నారు.ఎన్.హెచ్.163జి పరిధిలో పెండింగ్ లో ఉన్న 130 హెక్టార్ల భూ బదలాయింపు ప్రక్రియ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని, ఈ రోడ్డు పరిధిలో ఉన్న జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తూ భూ బదలాయింపు వేగవంతం చేయాలని సూచించారు. భూ సేకరణ ప్రక్రియలో కలెక్టర్లు నేరుగా రైతులతో చర్చించాలని, వారికి జాతీయ రహదారుల అథారిటీ ద్వారా మెరుగైన పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నామని భరోసా కల్పించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్.హెచ్. 163జి లో భాగంగా ఖమ్మం జిల్లాలో 12 కిలోమీటర్ల మేర రోడ్డు వేసేందుకు 42 హెక్టార్ల భూ సేకరణ చేయాల్సి ఉందని అన్నారు.కొదుమూరు గ్రామంలో రైతులతో చర్చలు జరుపుతున్నామని, వారిని ఒప్పించి పెండింగ్ ఉన్న 2.6 కిలో మీటర్ల భూ సేకరణ సెప్టెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేస్తామని అన్నారు.42 హెక్టార్లు 5 రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉన్నాయని, వీటిలో 3 రెవెన్యూ గ్రామాల రైతులకు పరిహారం వచ్చిందని, ఈ భూములను సెప్టెంబర్ చివరి నాటికి బదలాయింపు చేస్తామని, మల్లెమడుగు, రేగులచలక రెవెన్యూ గ్రామాలకు సంబంధించి ఎన్.హెచ్ నుంచి పరిహార చెల్లింపులు పెండింగ్ లో ఉన్నాయని, సదరు గ్రామస్తులతో మాట్లాడి బ్యాంకు వివరాలు తీసుకుని అక్టోబర్ 15 నాటికి ఈ గ్రామాలలో భూ బదలాయింపు పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో సమావేశంలో డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, నేషనల్ హైవే ఈఈ యుగేందర్, కలెక్టరేట్ భూ సేకరణ విభాగం అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులకు ప్రాఫిట్ బోనస్ ప్రకటనలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి



(మొదటి పేజీ తరువాయి...)

34 % ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ,సింగరేణి యాజమాన్యం. ఉద్యోగులకు సుమారుగా ఒకరికి 1.95 లక్షల రూపాయల వరకు రావటం జరుగుతుందని అని అన్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యురాలు మాట్లాడుతూ విజయదశమి సందర్భంగా ప్రతి కార్మికులు సంతోషంగా ఉండేటట్టు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కార్మికులకు లాభాలలో వాటా అందించడం అభినందనీయమని అన్నారు. సింగరేణి సంస్థ లాభాల వాటా ప్రకటనకు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్క , మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , శ్రీధర్ బాబు , కోల్ బెల్ట్ ప్రజా ప్రతినిధులందరికీ మరియు సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపిన సింగరేణి ఉద్యోగులు.

## దేవీ నవరాత్రి ఉత్సవాల మండపాల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు పోలీసు యంత్రాంగం గట్టి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఉత్సవాలు సజావుగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అగ్ని ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి,అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అన్ని దుర్గామాత విగ్రహాలను జియో ట్యాగ్ చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలు తమ ఇళ్ల ముందు బతుకమ్మ ఆడతారు కాబట్టి బహిరంగ ప్రదేశాలు అవసరమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు.

## ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

(మొదటి పేజీ తరువాయి...)

వివిధ ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడుతాయని, అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, పేదలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా క్రింద 9 రోజులలో 9 వేల కోట్ల జమ, సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.రేషన్ కార్డుల జారీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వం అర్హులైన నిరు పేదలందరికి రేషన్ కార్డు అందిస్తున్నదని, ఇప్పటి వరకు 11 లక్షల పైగా పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు, పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని, రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు.పిల్లల భవిష్యత్తు కోసం ప్రజా ప్రభుత్వం ఆలోచిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలకు మెరుగైన ఆహారం అందించేందుకు 40 శాతం డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జిలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వసతులు కల్పించేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ వెంకటేట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి...)

తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు,సోమవారం సాయంత్రం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధి 12వ డివిజన్ లో పర్యటించి మునిసిపల్ నిధులు 49.80 లక్షలతో నిర్మించనున్న పెట్ పార్క్ ను, 89 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు విస్తరణ, కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగరాన్ని అభివృద్ధి చేసుకునేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని, మనం ప్రస్తుతం చేసే అభివృద్ధి పనులు పది కాలాల పాటు ఉండే విధంగా చేపట్టాలని అన్నారు.ఖమ్మం నగర ప్రజల ఆరోగ్యం బాగా ఉండాలంటే ఖాళీ స్థలాలలో నీరు నిల్వ ఉండకుండా, చెత్త వేయకుండా చూడాలని అన్నారు. నగరంలో ఖాళీ స్థలాల యజమానులు బాధ్యత తీసుకొని వారి స్థలం నుంచి దుర్వాసన,దోమలు రాకుండా శుభ్రంగా ఉంచుకోవాలని లేని పక్షంలో కార్పొరేషన్ తరపున చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.మన ఇంటిని ఎలా పరిశుభ్రంగా ఉంచుకుంటామో అదే విధంగా కాలనీనీ క్లీన్ గా పెట్టుకోవాలని అన్నారు. రాజకీయ అవసరాల కోసం పాలన జరగవద్దని అన్నారు.పేదలకు ప్రణాళిక ప్రకారం ఇంటి స్థలాలు కేటాయించి కాలనీలు కట్టాలని అంతే తప్ప ఎక్కడంటే అక్కడ భూ ఆక్రమణలు చేయకుండా మొదటి దశలోనే నిరోధించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.రోడ్లపై ప్రార్థన మందిరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని,దేవుడు ప్రజలకు ఇబ్బందులు కలిగించాలని చూడరని అన్నారు. ప్రజలు ఒప్పుకోవడంతో చెరువు బజార్, రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణ చేస్తున్నామని అన్నారు.మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రధాన రోడ్ల విస్తరణ మార్కింగ్ చేయాలని, ప్రజలు ఒప్పుకుంటే వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు.రాబోయే కొద్ది రోజులలో ఖమ్మం నగరం ట్రాఫిక్ ఫ్రీ అవుతుందని, గతంలో వేసిన బైపాస్ రోడ్డు నేడు సరిపోవడం లేదని, ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఖమ్మం నగరంలో మంచి శాంతి భద్రతలు ఉన్నాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు అందరూ సంతోషంగా, ఆహ్లాదంగా గడిపేలా ఖమ్మం నగరం అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ మంత్రివర్యుల నాయకత్వంలో ఖమ్మం నగరం నలువైపుల అభివృద్ధి చెందుతుందని అన్నారు. 250 కోట్లతో నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, 39 కోట్లతో ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి, 155 కోట్లతో మార్కెట్ యార్డ్ నిర్మాణం,విలీన గ్రామాల్లో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ అంతర్గత రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులు జరుగు తున్నాయని అన్నారు.ఖమ్మం నగరంలో మట్టి రోడ్డు లేకుండా సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని, మన నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త బయట వేయవద్దని, రోడ్లను ఆక్రమిస్తూ ర్యాంప్ నిర్మాణం చేయవద్దని అన్నారు.మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ,కోటి 40 లక్షలతో 12వ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు.హైదరాబాద్ నుండి ప్రేరణ తీసుకొని పెంపుడు జంతువుల కోసం ప్రత్యేక పార్కు ఖమ్మం నగరంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.నగరంలోని అన్ని డివిజన్ లలో మంత్రి వర్యుల సూచనల ప్రకారం అంతర్గత రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణ పనులు, ప్రధాన రోడ్ల విస్తరణ జరుగుతున్నాయని అన్నారు. ప్రతి డివిజన్ పరిధిలో పారిశుధ్యం,గ్రీనరీ పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని, దీనికి ప్రజల నుంచి సంపూర్ణ సహకారం అందాలని మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 12వ డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మీ నాగేశ్వర రావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి అంగన్ వాడీ కేంద్రాల్లో కుళ్లిన గుడ్లు...
## ఇదేంటని ప్రశ్నించిన పిల్లల తల్లిదండ్రులు

**నేలకొండపల్లి. సెప్టెంబర్. 22. ( ప్రజా జ్యోతి ):** నేలకొండపల్లి:చిన్నారులకు గర్భిణులకు పౌష్టికాహారంతో పాటు ప్రాథమిక విద్య అందించే అంగన్ వాడీ కేంద్రాల్లో కుళ్లిన కోడిగుడ్లు దర్శనమిస్తున్నాయి.శిశు, ప్రసూతి మరణాలు తగ్గించడంలో బలవర్ధకమైన పోషకాహారం అందజేయడం అత్యంత ముఖ్యమైనది.అందులో భాగంగానే ప్రభుత్వం బాలింతలు,గర్భిణులు, చిన్నారులకు అంగన్వాడీల ద్వారా పోషకాహారం అందిస్తూ వస్తోంది. అయితే ఏ లక్ష్యంతో ప్రభుత్వం అంగన్‌వాడీలను ఏర్పాటు చేసిందో అది పూర్తిస్థాయిలో నెరవేరడం లేదు. అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న పోషకాహర పదార్థాల్లో నాణ్యత లోపం ఉన్నట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా 35,800 అంగన్వాడి కేంద్రాలు ఉండగా వాటి ద్వారా నిత్యం చిన్నారులు,బాలింతలు గర్భిణులకు పాలు,గుడ్లు అన్నం,పప్పులు వంటి పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారు.ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండల కేంద్రంలో ఒక అంగన్వాడీ కేంద్రంలో గుడ్లను చిన్నారులకు అందజేయగా అవి కుళ్లిపోయి ఉండడంతో వారు



షాక్ అయ్యారు. ఇలాంటివి పిల్లలు గర్భిణులు తింటే వారి ఆరోగ్యం ఏమవుతుందోనని వారు ఆందోళనకు వ్యక్తం చేస్తున్నారు.దీనిపై సీడీపీఓలను వివరణ కోరగా విచారణ చేపడతామని తెలిపారు.గతంలో కూడా ఇదే మండలంలో ఓ కిరణం షాపులో అంగన్వాడి కేంద్రం నుంచి అందించే గుడ్లు దర్శనీమవ్వడం అటు వెనువెంటనే సమసిపోవడం జరిగింది.ఇక రాష్ట్రవ్యాప్తంగా 35,700 అంగన్ వాడీ కేంద్రాల్లో ఏటా దాదాపుగా 36 కోట్లకుపైగా కోడిగుడ్లు సరఫరా అవుతున్నాయి.

### ››› గుడ్ల నాణ్యతపై తల్లిదండ్రులు ఫిర్యాదులు.

గత కొన్ని నెలలుగా అంగన్వాడీ కేంద్రాల నుంచి తల్లులకు,గర్భిణీ,పి



ల్లలకు ఇస్తున్న కోడిగుడ్లు కుళ్లిపోయి దుర్వాసన వస్తోందనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కొన్నిచోట్ల కోడి గుడ్లు పంపిణీ చేసిన వెంటనే పిల్లలు వాటిని తినడానికి రాకరించడం,లేదా తిన్నవారికి వాంతులు విరేచనాలు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తినట్లు తెలుస్తోంది.కాంట్రాక్టర్లు సరఫరా చేయబడిన కోడిగుడ్లలో సుమారు 15 నుంచి 20 శాతం కోడి గుడ్లు పాడైపోయి లేదా కుళ్లిపోయి ఉన్నట్లు అంగన్వాడీ కార్యకర్తలు తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తున్నారు.వాస్తవానికి ఒక్కోటి 45గ్రాముల నుంచి 50 గ్రాముల బరువు ఉండాలి.ఒక ట్రేలో 30కోడిగుడ్లు ఉంటే 1350 గ్రాముల నుండి కిలోన్నర బరువు ఉండాలి,కానీ సగటున ఒక్కో గుడ్డు 40 గ్రాములు ఉండగా ట్రే బరువు 1200 గ్రాములు దాటడం లేదని తెలుస్తోంది.

### ››› అధికారుల అలసత్వం

అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి సమస్యలను గుర్తించాల్సిన మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులైన డీడ బ్లూఓలు,సీడీపీవోల పర్యవేక్షణ లోపం కూడా ఈ సమస్యకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. కాంట్రాక్టర్లతో చేసుకున్న ఒప్పందాలను సరిగా అమలు చేయకపోవడం, నాణ్యత తనిఖీలను పటిష్టం చేయకపోవడం వంటివి ఇలాంటి పరిస్థితులకు దారితీస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. కొంతమంది అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై నాసి రకం గుడ్లు సరఫరా చేయడం అటు ఇదే అదనుగా అంగన్వాడిలు వాటిని అమ్ముకోవడం జరుగుతుంది. తద్వారా అంగన్వాడీలు,అధికారులు, ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.దీనికి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులే సూత్రధారులని తెలుస్తోంది. ఇకనైనా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కారమయ్యేలా చూడాలి

- మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత విభాగాలకు అప్పగించారు.ఈ సందర్భంగా కమిషనర్ అధికారులు మరియు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ,ప్రతి దరఖాస్తు వెంటనే పరిశీలించాలి. ముఖ్యంగా రెవెన్యూ సంబంధిత అంశాలు వేగంగా పరిష్కారం చూపించాలి.శానిటేషన్‌కు సంబంధించిన అర్జీలు వచ్చినపుడు అవి పరిష్కరించిన తరువాత సమస్య పరిష్కరమైన ఫోటోలు తీసి వాటిని నేరుగా నాకు పంపించాలి, అని ఆదేశించారు.వచ్చిన ప్రతి అర్జీ సమర్థవంతంగా పరిష్కారమయ్యేలా చూడాలని,ప్రజావాణి ప్రజలకు సేవలు అందించడమే ప్రధాన ఉద్దేశమని కమిషనర్ తెలిపారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు.కమిషనర్ మాట్లాడుతూ,ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలు నేరుగా గుర్తించి అవి పరిష్కారానికి దారితీసేలా చేయడం ద్వారా ఖమ్మం నగరపాలక సంస్థ పౌరులకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తుందని చెప్పారు.అలాగే నగరంలోని డివిజనల్ కార్యాలయాలలో కూడా ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాల ద్వారా స్థానిక స్థాయిలోనే ప్రజలు తమ సమస్యలను తెలియజేసి పరిష్కారం పొందే అవకాశాన్ని పొందుతున్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ కు ఎంపికైన క్రీడాకారులకు కల్లూరు లో శిక్షణ








**కల్లూరు, సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి ):** రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు కల్లూరు మినీ స్టేడియంలో శిక్షణ ఇస్తున్నారు.నిజామాబాదు లో ఈ నెల 25, 26, 27 తేదీలలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు అండర్ 16 బాలికల విభాగంలో ఖమ్మం జిల్లాలోని 21 మండలాల్లో నుండి ఎంపికైన 16 మంది బాలికలకు ఖమ్మం జిల్లా తరపున తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ కు కల్లూరు మినీ స్టేడియంలో ఈ నెల 20 నుండి 24 వరకు ఎంపికైన క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణా శిబిరం నిర్వహణ కార్యదర్శి పసుపులేటి వీర రాఘవయ్య, కబడ్డీ కోచ్ జి శ్రీనివాసరావు, శివ జ్యోతిల పర్యవేక్షణలో ఆటగాళ్లకు శిక్షణ పొందుతున్నారు. నారాయణపురం పీ ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా క్రీడాకారులకు వసతి సౌకర్యము, పౌష్టిక ఆహారము భోజనం సౌకర్యం అందజేస్తున్నారు. ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు తుంబూరు దయాకర్ రెడ్డి, జిల్లా యువజన మరియు క్రీడల అభివృద్ధి అధికారి తుంబూరు సునీల్ రెడ్డి, ఖమ్మం జిల్లా అసోసియేషన్ కార్యదర్శి కటికల క్రిస్టఫర్ బాబు, కబడ్డీ శిక్షణకులు గోపాల్, అథ్లెటిక్ కోచ్ గౌతమ్, బ్యాడ్మింటన్ కోచ్ కల్లూరు మండల వ్యాయామ ఉపాధ్యాయులు, దర్శకులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారు. శిక్షణ శిబిర నిర్వహణ కార్యదర్శి పసుపులేటి వీర రాఘవయ్య మరియు శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారులు కే, నాగ స్వచ్ఛత, బి. హనీ, ఆటగాళ్లు పీ ఎస్ ఆర్ ట్రస్ట్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# టీటీడీ కల్యాణ మండపం నిత్య కళ్యాణం పచ్చని తోరణంలా వెలుగొందాలి

- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్



**కల్లూరు సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:** కల్లూరు పట్టణంలోని టీటీడీ కళ్యాణం మండపం నిత్యం శుభకార్యాలతో నిత్య కళ్యాణం పచ్చ తోరణంలా వెలుగొందాలని, సామాన్య మధ్య తరగతి ప్రజల గృహాల్లోని శుభకార్యాలకు ఈ ఫంక్షన్ హాల్ ఉపయోగపడాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్ కోరారు. సోమవారం కల్లూరు పట్టణంలోని టిటిడి కల్యాణ మండపాన్ని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పునః ప్రారంభించారు. 30 సంవత్సరాల క్రితం కట్టిన ఈ కల్యాణ మండపంలో మూడు వివాహ కార్యక్రమాలు మినహా ఎటువంటి కార్యక్రమాలకు నోచుకోలేదు. ఈ టిటిడి కళ్యాణ మండపం మరమ్మత్తుల అనంతరం తిరిగి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ దయానంద్ మాట్లాడుతూ సామాన్యులకు మధ్యతరగతి ప్రజల కుటుంబాల్లో వివాహ వేడుకలకు, పలు శుభకార్యాలకు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. సామాన్యులకు తక్కువ ఖర్చుతో శుభ కార్యాలకు ఫంక్షన్లలకు, వేడుకలకు అనువుగా ఉంటుందని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మించిన ఈ కళ్యాణ మండపం తన పూర్వ వైభవంతో నిత్యం శుభకార్యాల కళ్యాణ మండపం కావాలని ఆకాంక్షించారు. కల్లూరు టీటీడీ ఫంక్షన్ హాల్ నిర్వాహకులు ఎనుముల రుక్మిణి రాము యాదవ్ లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కె.వి.ఆర్ తక్కిళ్ళపాటి దుర్గాప్రసాద్, ఏనుగుల సత్యంబాబు, పెద్ద బోయిన శీను, హనీమిరెడ్డి, కల్లూరు యూత్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు, సొసైటీ చైర్మన్ చందర్రావు, హ్యూమన్ రైట్స్ సభ్యులు డాక్టర్ దాస్, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మంచుకొండ పిహెచ్ సి కు ల్యాబ్ టెక్నీషియన్ రెగ్యులేషన్ పోస్ట్ ను భర్తీ చేయండి

- పేషెంట్లకు అనుకూలంగా హాస్పటల్ వార్డుల గదులను పెంచాలి
- పి హెచ్ సి చుట్టూ ప్రహరీ గోడ,గేటు నిర్మాణం తక్షణమే చేపట్టాలి



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి:** మండలం పరిధిలోని మంచుకొండ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి హెచ్ సి సమస్యల పరిష్కరించాలని ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ రెగ్యులేషన్ పోస్ట్ ను భర్తీ చేసి, పేషెంట్లకు అనుకూలంగా హాస్పటల్ వార్డుల గదులను పెంచి ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు గోకినపల్లి లలిత,లు డిమాండ్ చేశారు. సోమవారం పి వై ఎల్, పి ఓ డబ్ల్యు సంఘాల బృందం రఘునాధపాలెం మండలం మంచుకొండ పి హెచ్ సి లో సర్వే చేసి డాక్టర్ బాలకృష్ణ,మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి హెచ్ సి కీ రోజు 80 నుంచి 120 మంది వివిధ ఆరోగ్య సమస్యలతో రోగులు వస్తున్నారు వాళ్లకు అనుగుణంగా సరిపడా హాస్పిటల్ వార్డుల గదులను పెంచాలని వారు కోరారు, గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ రెగ్యులేషన్ పోస్ట్ ను భర్తీ చేయాలని మరియు ఇతర వైద్య సిబ్బంది ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలానే ఆస్పటల్ చుట్టూ ప్రహరీ గోడ, గేటును తక్షణమే నిర్మాణం చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వారు డిమాండ్ చేశారు ఈ సర్వేలో పి ఓ డబ్ల్యు పి వై ఎల్ సంఘాల జిల్లా సహాయ కార్యదర్శులు పి శోభ, జై భరత్ డివిజన్ అధ్యక్షులు ఇస్లావత్ రమేష్, ఇస్లావత్ స్వాతి పాల్గొన్నారు.

## భవాని మాలలో 60 మంది భక్తులు



**సత్తుపల్లి సెప్టెంబర్22(ప్రజా జ్యోతి):** విజయదశమి పర్వదిన సందర్భంగా, దేవీ నవరాత్రులలో భాగంగా మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల కనకదుర్గ అమ్మవారి ఆలయంలో 60 మంది భక్తులు భవాని మాలను ధరించి,పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ఒకే సారి 60మంది మాలలు ధరించడం అభినందనీయమని, భవాని మాల ధరించిన ప్రతి ఒక్కరు ఇష్టంగా అమ్మవారిని పూజలు జరిపిస్తారని, మాల ధారణ సమయంలో అనుకున్న కోరికలు అమ్మవారి తీరుస్తారు అని, కచ్చితంగా తీరు తాయి అనే నినాదంతో పూజలు జరిపిస్తారు అన్నారు. మాలధారణ పూర్తయిన తర్వాత అమ్మవారి సన్నిధిలో మాలను విరమణ చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు, గ్రామస్తులు,భక్తులు విరివిగా పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలో ఘనంగా ప్రారంభమైన దేవీ నవరాత్రోత్సవాలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఆధ్యాత్మిక శోభతో ఖమ్మం నగరం దేదీప్యమానంగా వెలిగిపోతోంది.దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఖమ్మం నగరం గాంధీ చౌక్ లో జరిగిన అమ్మవారి పూజలలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ పాల్గొన్నారు.మొదటి రోజు అమ్మవారు శైలపుత్రి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయాల్లో,మండపాల్లో ప్రత్యేక పూజలు,అభిషేకాలు,కలశ స్థాపన కార్యక్రమాలను అర్చకులు వేద మంత్రాలతో నిర్వహించారు.అమ్మవారి ఉత్సవ మండపాల్లో భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేశారని తిలక్ మండప నిర్వాహకులను అభినందించారు. అమ్మవారికి ఈ తొమ్మిది రోజుల పాటు జరిగే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నారని, స్థానిక ప్రజలు, వివిధ సంఘాల వారు ఈ ఉత్సవాలను విజయవంతం చేయడానికి సహకరిస్తున్నావారికి కృతజ్ఞతలు తెలిపారు.తిలక్. నవరాత్రులు ముగిసే వరకు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, శాంతి,శ్రేయస్సును తీసుకురావాలని, అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రతి భక్తుని పైన ఉండాలని తిలక్ ఆకాంక్షించారు. 36వ డివిజన్ అధ్యక్షులు గూడెపు నాగరాజు, మైగా డైమండ్ యూత్ అధ్యక్షులు పిల్లుట్ల వెంకన్న, కన్నన్ సర్వన్, సీతాళం సత్యసాయి, కే వంశీ, వి కార్తికేయ, భూమా సతీ ష్,తాళ్లూరి కళ్యాణ్, బలరాం యాదవ్, పవన్ యాదవ్, సిహెచ్ మురళీకృష్ణ, గంధం సాయిరాం, వై రమేష్, బెల్లంకొండ వెంకటేష్, సున్న సాయిబాబు, మరి యు శ్రీ వాసవి మహిళా ఉత్సవ కమిటీ దాబాల బజార్ జె మోహనా చారి,కురువెల్ల నారాయణరావు,అనుమోలు అప్పారావు,రాయపూడి రమేష్, పసుమర్తి లక్ష్మీ నరసింహారావు, దివ్వెల వీరభద్రం,నికిత్,రిషిత్,మనోహర్,వినయ్,గీత,అనిత,హైమ,శారద,లక్ష్మి,స్వాతి, నవ్య, వసంత, బిందు తదితరులు పాల్గొన్నారు.

## ఆకుకూరలతో అధిక పోషకాలు

- మాసోత్సవాల్లో ఏసిడిపిఓ నవ్యజ్యోతి



**తల్లాడ, సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి :** గర్భిణీలు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ ఏసిడిపిఓ నవ్యజ్యోతి సూచించారు. సోమవారం తల్లాడలోని 4 సెంటర్లో పోషమాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెతోపాటు సూపర్వైజర్ సత్యవతి హాజరై మాట్లాడుతూ ఆకుకూరలు అధికంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గర్భిణీలు సరైన ఆహారం తీసుకుని రక్తహీనత పట్ల అవగాహన కలిగి ఉండాలని వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత కలిగి ఉండాలని, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం కుమారి, అంగన్వాడీ టీచర్ రోహిణి, ఆయా సత్యవతి, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కారుణ్య నియామకాల కోసం జూనియర్ అసిస్టెంట్, ఓఎస్ పోస్టుల ఖాళీల జాబితా అందించాలి
- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను జిల్లా అధికారులు తమ వద్ద పెండింగ్ లేకుండా చూడాలని, దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని అన్నారు.కారుణ్య నియామకాలు చేపట్టేందుకు జిల్లా కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్, కార్యాలయ సబార్డినేట్ ఖాళీ పోస్టుల వివరాలను వారం రోజులలో పంపాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు.యూడైస్ పోర్టల్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్) ప్రకారం విద్యుత్, త్రాగునీరు, టాయిలెట్స్ లేని పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందించాలని,అక్కడ ఆ వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లా అధికారులు తప్పనిసరిగా సంక్షేమ వసతి గృహాల తనిఖీ ప్రతి వారం నిర్వహించి, భోజన నాణ్యత వివరాలను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు.ఖమ్మం నగరం పాకబండ బజార్ కు చెందిన ఎం.హరి శ్రావణ్ కుమార్ తనకు రేషన్ షాపులలో ఏదైనా డీలర్ షిప్ ఇప్పించి జీవన ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పౌర సరఫరాల అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కూసుమంచి మండలం నరసింహుల గూడెం గ్రామానికి చెందిన రత్నకుమారి, పుష్ప, భద్రమ్మ తమకు సర్వే నెంబర్ 1123లో భూ పంపిణీ పథకం క్రింద కేటాయించిన భూమికి ఇతరులు బాటను కబ్జా చేశారని, ఆ బాటను ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.చింతకాని మండలం లచ్చగూడెం గ్రామ రైతులు తాము పండించిన పెసర్ల పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా మార్కెటింగ్ అధికారికి రాస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రాధమ్మకు నివాళులర్పించిన అన్నారుగూడెం కాంగ్రెస్ నాయకులు



**తల్లాడ, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన బొబ్బిల్ల రాములు సతీమణి రాధమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమె దశదినకర్మ సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, గ్రామ శాఖ అధ్యక్షులు దుగ్గినేని గోపయ్య, పూనాటి సత్యమయ్య హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు మారెళ్ళ కోటేశ్వరరావు, మారెళ్ళ రఘు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ యాకూబు పాషా, మల్లిడి శేషయ్య, నరసింహారావు, తదితరులు ఉన్నారు.

## రాధమ్మకు నివాళులర్పించిన కొమ్మినేని వెంకటేశ్వరరావు, నల్లమోతు మోహన్ రావు..

**తల్లాడ, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన బొబ్బెల్ల రాములు సతీమణి రాధమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమె దశదినకర్మ సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు(కెవి), గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో రామలింగేశ్వరరావు, పులి వెంకట నరసయ్య కూచిపూడి వెంకటేశ్వరరావు తు మ్మలపల్లి వెంకటయ్య, కళ్యాణపు కృష్ణయ్య, అమర్లపూడి భవానీ, తదితరులు ఉన్నారు.



## రాఘవులు, రాధమ్మకు నివాళులర్పించిన మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు



**తల్లాడ, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలం లోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన వడ్డెర సంఘం నాయకులు వేముల రాఘవులు సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, తాళ్లూరి బుల్లి రాములు, సాంబ, వడ్డెర సంఘం నాయకులు, స్థానికులు ఉన్నారు.

### బొబ్బిళ్ళ రాధమ్మకు నివాళులు..

అన్నారుగూడెం గ్రామానికి చెందిన బొబ్బెల్ల రాధమ్మ దశదినకర్మ సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు, తాళ్లూరు సాంబ, బాలకృష్ణ, స్థానికులు ఉన్నారు.

## ఖమ్మం కమిషనర్ రేట్ వాహనదారులకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్

- ట్రాఫిక్ సిఐ బెల్లం సత్యనారాయణ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం కమిషనరేట్ వాహనదారులకు ఖమ్మం ట్రాఫిక్ పోలీసుల సూచనలు ప్రతి రోజు నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, నెంబర్ ప్లేట్స్ అసంపూర్తిగా ఉన్న వాహనాలు ఆపి వాటికి ఫైన్ వేసి పాత చలానాలు చెల్లించిన తరువాత పంపడం జరుగుతుంది.బుల్లెట్ సైలెన్సర్ మార్చి నడిపే బైక్ ని ఆపి వాటికి ఫైన్ వేసి బుల్లెట్ సైలెన్సర్ మార్చిన తరువాతనే బైక్ పంపించడం జరుగుతుంది.పాత బుల్లెట్ బైక్స్ కి కూడ కొత్త సైలెన్సర్ మార్చాల్సి ఉంటుంది.కావున వాహనదారులు తప్పకుండ మీ వాహనాలకు రవాణా శాఖ నిర్దేశించిన రీతిలో నెంబర్ ప్లేట్స్ ఉండేలా సైలెన్సర్ ఉండేలా చూసుకోగలరు.లేనియెడల పోలీసులు మీ వాహనాలు ఆపినప్పుడు మీ విలువైన సమయం వృధా కావొచ్చును, మీరు వెళ్ళే పనికి ఆలస్యం కావొచ్చును.కాబట్టి అసౌకర్యంకి గురికాకుండా వాహనదారులు అందరూ స్వచ్ఛందంగా మీ వాహనాలకు నెంబర్ ప్లేట్స్, సైలెన్సర్ సరియైన రీతిలో ఉండేలా చూసుకోగలరని విజ్ఞప్తి.

# లాభసాటి పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించాలి:మంత్రి తుమ్మల

- గుడిసెల్లో ఉండే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- లచ్చిరాం తాండ లో పర్యటించి వంతెన, రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





**రఘునాథపాలెం ప్రజా జ్యోతి:**లాభసాటి పంటలైన ఆయిల్ పామ్ పంటల సాగు దిశగా రైతులు దృష్టిసారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.రఘునాథపాలెం మండలం లచ్చిరాం తండా గ్రామంలో సోమవారం మంత్రి పర్యటించి,2.15 కోట్ల రూపాయలతో లచ్చిరాం తాండ నుండి ఈర్లపూడి వరకు బీటీ రోడ్డు మరమ్మత్తు నిర్మాణం, 80 లక్షల రూపాయలతో లచ్చిరాం తండా నుండి దోనబండ మధ్య వంతెన నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులు ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు పామాయిల్,వక్క వంటి పంటలు సాగు చేసుకోవాలని వీటికి మిర్చి, పత్తి,కూరగాయలు వంటి అంతర పంటలు వేసుకోవచ్చని అన్నారు. పామాయిల్ సాగు చేస్తే ఎకరానికి 50 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మొక్కలకు, అంతర్ పంటలకు, డ్రిప్ ఏర్పాటుకు సబ్సిడీ అందిస్తామని అన్నారు. పామాయిల్ పంట సాగు చేస్తే ఎకరానికి 2 లక్షల వరకు సంపాదించే అవకాశం ఉంటుందని అన్నారు. వేసవి కాలంలో కూడా రఘునాథపాలెం మండలంలో చెరువుల నింపే బాధ్యత తీసుకుంటానని, మంచి లాభ సాటి పంటలు రైతులు సాగు చేయాలని మంత్రి అన్నారు.గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, రెండో విడతలో రేకుల ఇండ్లలో ఉంటున్న వారికి, మూడవ విడతలో ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వనున్నట్లు, ఎవ్వరు ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు.గ్రామంలో విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ కు అవకాశాలు పరిశీలించాలని మంత్రి విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మట్టి కి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటూ, ఆర్వోఎఫార్ పట్టాలు పొందిన వారిని అధికారులు ఇబ్బంది పెట్టొదన్నారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పామాయిల్ సాగులో ఖమ్మం జిల్లాను ముందంజలో ఉంచేందుకు నిరంతరాయంగా మంత్రివర్యులు కృషి చేస్తున్నారని అన్నారు. మంత్రి, రైతులకు చేస్తున్న మార్గదర్శనంను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఇఇ మహేష్ బాబు, విద్యుత్ శాఖ డిఇ రామారావు,రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ తండా సెక్టార్ లో ఈసీసీఈ డే కార్యక్రమం



**కారేపల్లి, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా సెక్టార్ లో పోషణ మాసం సందర్భంగా సోమవారంచంద్రాల గూడెం సూర్య తండ ఒకటి రెండు అంగన్వాడి కేంద్రాల్లో ఈసీసీఈ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించటం నిర్వహించడం జరిగిందని సూపర్వైజర్ మాలతి కుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూమూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య ఎంత అవసరమో ఆ వయసులో వారికి నేర్పినట్లైతే అన్ని రకాలుగా అభివృద్ధి చెంది వారి యొక్క మెదడు 90 శాతం వరకు అభివృద్ధి చెందుతుంది, ప్రతి ఒక్క పిల్లవాడు స్కూలుకు హాజరు కావాలని ప్రీస్కూల్ యొక్క మెటీరియల్ గురించి వాటి యొక్క ప్రాముఖ్యత గురించి తల్లులకు తెలియపరచడం జరిగింది.పిల్లలకు ఆటపాటల ద్వారా అన్ని రకాల అభివృద్ధులు జరిగి వారి సర్వతో ముఖఖవృద్ధికితొడ్పడుతుంది ప్రీస్కూల్ కు రావడం వలన పిల్లలకి స్నేహభావం అందరితో కలిసిమెలిసి ఆడుకోవడం ఆలోచించే విధానం మొదలుకొని అన్ని విధాలుగా మానసికంగా అభివృద్ధి చెందుతారు.ఆడ మగ సమానం, లింగ వ్యవస్థ ఉండకూడదని తెలియపరచడం జరిగింది.ఎవరుకి కూడా 18 సంవత్సరాల లోపు పెళ్లి చేయకూడదని బాల్య వివాహాలవల్ల జరిగే నష్టాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఆటపాటలు బడి _ అంగన్వాడి బడిఅంగన్వాడి చదువు _ సమగ్రాభివృద్ధికి నెలవుతల్లి బిడ్డ క్షేమం – అంగన్వాడి ఆశయంఅనే నినాదాలతో ర్యాలి నిర్వహించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పోషణ అభియాన్ బీసీ రమేష్, అంగన్వాడి టీచర్ లు సుశీల, కమలా బాయి,పద్మ, ఆయాలు ప్రీస్కూల్ పిల్లలు తల్లులు యుక్త వయసు బాలికలు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికుల మెరుపు సమ్మె

- మండలాల్లో మంచినీటి సరఫరా బంద్..

**తల్లాడ, సెప్టెంబర్22 (ప్రజా జ్యోతి న్యూస్):** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గల 21 మండలాల్లో మిషన్ భగీరథ కార్మికులు ఆదివారం అర్ధరాత్రి నుంచి సమ్మెకు పిలుపునిచ్చి సమ్మెలో పాల్గొన్నారు. గత మూడు నెలల వేతనాల చెల్లింపు విషయమై భగీరథ కార్మిక జేఏసీ నాయకులతో జేసీ శ్రీనివాసరెడ్డి ఆదివారం చర్చలకు పిలిచారు. కాగా చర్చల్లో ప్రధానంగా జూన్ నెలకు సంబంధించిన వేతనం మాత్రమే చెల్లింపు జరిగేలా చూస్తానని ఆయన కార్మిక సంఘం నాయకులకు తెలిపారు.ఈ చర్చల్లో ప్రధానంగా తమకు జూన్ నుంచి ఆగస్టు వరకు వేతనాలు అందిస్తేనే తమ ఆందోళన విరమిస్తామని కార్మిక జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. మూడు నెలల వేతనం అందించే విషయమై జేసీ తమకు స్పష్టమైన హామీ ఇవ్వక పోవడంతో ఈ చర్చలు విఫలమైనట్లు వారు వివరించారు. గత ఆగస్టు 23న పెండింగ్ వేతనాల విషయమై తాము జిల్లా వ్యాప్తంగా ధర్నా చేయగా వైరా రిజర్వా యిర్ వద్ద జరిగిన చర్చల్లో సెప్టెంబరు 7లోగా రెండు నెలల వే తనాలు అందిస్తామని తమతో జరిపి చర్చల్లో భగీరథ చీఫ్ ఇంజనీర్, ఎస్ఈ, ఎల్&టి కంపెనీ మేనేజర్లు హామీ ఇచ్చారని కాని నేటి వరకు అది అమలు జరగలేద న్నారు. గత్యరంలేని పరిస్థితుల్లో తాము జిల్లా వ్యాప్తంగా జేఏసీ తరుపున ఆదివారం అర్ధరాత్రి నుంచి తమ విధులను బహిష్కరించి సమ్మె బాట పట్టనట్లు వారు స్పష్టం చేశారు. దీంతో జిల్లాలో గల 21 మండలాల్లో మిషన్ భగీరథ మంచినీటి సరఫరా నిలిచిపోయింది. మిషన్ భగీరథ కార్మికులు ఆదివారం అర్ధరాత్రి నుంచి విధులను బహిష్కరించిన కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి నెల 5వ తేదీలోగా వేతనాలు చెల్లించాలని, ఈపీఎఫ్, ఈఎస్ఐ ఐదు సంవత్సరాల బోనస్ అందించాలని డిమాండ్ చేశారు, కార్మి కులకు ప్రభుత్వం తరపున అందిస్తున్న విధంగా వేతనాలు అందిచాలని తదితర సమస్య ప్రభుత్వం పరిష్కారించాలని కోరుతూ తాము ఆందోళన చేయాల్సి వస్తుందని జేఏసీ నాయకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జేఏసీ నాయకులు మద్దెల రవి, యాకూబ్ అలీ, అన్నం వెంకయ్య, పాపగంటి రాంబాబు, వేల్పుల అనంత రాములు, అనుబోతు బాలకృష్ణ, షేక్ కాజాఫీర్, రాజబాబు, గొడ్ల నరసింహారావు, పరస రవి, తిరుపతిరావు,నాగేశ్వరరావు, ఉపేందర్, వీరబాబు,తదితరులు కార్మికులు పాల్గొన్నారు.



# ఘనంగా బతుకమ్మ సంబురాలు

- గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి
- ఉట్టి పడిన సంస్కృతీ సంప్రదాయాలు
- ప్రత్యేక ఆకర్షణగా పది అడుగుల బతుకమ్మ
- ప్రారంభించిన ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కూరపాటి ప్రీతి,
- కూసుమంచి సబ్ ఇన్ స్పెక్టర్ సతిమణి పూజ, ఎంఈవో రామచారి సతీమణి సుధారాణి, సైకాలజిస్టు సుష్మ
- ముందుడి నడిపించిన అధికారుల సతీమణులు





**పాలేరు ఆర్సీ సెప్టెంబర్22 ప్రజా జ్యోతి:**గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల బతుకమ్మ సంబురం అంబరాన్ని తాకింది. కోటి వెలుగులై విర పూసింది. అవనిమీదికి వంగిన పూల సింగిడిగా మారింది. రంగుల రంగుల పూల హంగులై బతుకమ్మ నాట్యమాడింది. తీరొక్క పువ్వులతో కలబోత కనువిందు చేసింది. చిత్తూ చిత్తూల బొమ్మగా శివుడీ ముద్దుల బొమ్మగా బతుకమ్మ పూజలందుకుంది. పాఠశాలంతా పూలవనంలా మారింది. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఒకచోటకు చేర్చి ఆడి పాడగా పాఠశాల మార్మోగింది. బతుకమ్మ సంబురాలు సంస్కతి సంప్రదాయలకు అద్దం పట్టాయి. సోమవారం గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల బతుకమ్మ సంబురాలు అట్టహాసంగా జరిగాయి. సోమవారం గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన బతుకమ్మ సంబురాలు అట్టహాసంగా జరిగాయి. ఖమ్మ ప్రభుత్వ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కూరపాటి ప్రీతి,కూసుమంచి సబ్ ఇన్ స్పెక్టర్ సతీమణి పూజ, ఎంఈవో రామచారి సతీమణి సుధారాణి, సైకాలజిస్టు సుష్మ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. మండల అధికారుల సతీమణులు బతుకమ్మకు పూజలు చేసి ఆడి పాడారు. బతుకమ్మలతో పాఠశాల కళకళలాడింది. పూలసింగిడిని తలపించింది. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలతో అలరించారు. తెలంగాణ సంస్కృతి ఎంత గొప్పదో చూపరులకు ప్రస్ఫుటం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరు దేవుళ్లను పూలతో పూజించడం మనం చూస్తాం. మన తెలంగాణలో మాత్రం పూలనే బతుకమ్మగా పూజించడం మన సంస్కృతిలో ఉన్న విశిష్ట సంప్రదాయమన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడం కోసం గ్లోబల్ రెయిన్ స్కూల్ యాజమాన్యంచేస్తున్నకృషిఅభినందనీయమన్నారు. పాఠశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమించి పూజించడమే బతుకమ్మ అన్నారు. ప్రపంచంలో అనేక జాతులు ఉన్నా ప్రకృతిని ఆరా ధించే ఏకైక జాతి తెలంగాణ వాసులే అన్నారు. విద్యార్థినులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఆటపాటలతో కోలాటాలు, నృత్యాలు చేసి హోరెత్తించారు. చిత్తూ చిత్తూల బొమ్మ శివునీ ముద్దుల గుమ్మ. బంగారు బొమ్మ దొరికేనమ్మా.. ఈ వాడలోనా’..! ‘ఏమేమి పువ్వప్పునే గౌరమ్మా. ఏమేమి కాయోప్పునే గౌరమ్మా..! తంగేడు పువ్వొప్పునే గౌరమ్మా.. తంగేడి కాయొప్పుడే గౌరమ్మా అంటూ ఆడి పాడి సందడి చేశారు. పది అడుగుల బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీ బతుకమ్మను మధ్యలో ఉంచి కోలాటాలు, నృత్యాలు చేసి సంబురంగా ఆడి పాడారు. ఉత్సాహంగా పాల్గొని ఆడిపాడి సందడి చేసి అనంతరం ఊరిచెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రామచారి, కూసుమంచి ఎడ్యుకేషన్ సొసైటీ కరస్పాడెంట్ , సెక్రటరీ పారుపల్లి రమేశ్, అకడమిక్ ఇన్ చార్జి మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్ ,ఇన్ చార్జిలు జహ్నవి, పాపారావు,శేఖర్ రెడ్డి, నాజియా విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు అవసరమైన యూరియాను వెంటనే అందించాలి

- పత్తి క్వింటా10,075 లు నిర్ణయించి రైతులను ఆదుకోవాలి
- ఏఐయుకేఎస్ రాష్ట్ర నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు డిమాండ్



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తున్నాయి. రెండు ప్రభుత్వాలు మేము రైతు పక్షపాతిగా పనిచేస్తున్నాం ఇది చేస్తున్నాం, అది చేస్తున్నాం అని ప్రగల్భాలు పలుకుతున్నారు తప్ప ప్రజల జీవనాధారమైన వ్యవసాయ రంగాన్ని విస్మరిస్తూ, రైతుల నడ్డి విరచడానికి, చేసే ప్రయత్నాలన్నిరైతాంగానికి పాలకవర్గ విధానాలన్ని స్పష్టంగా అర్థమవుతున్నాయి అని ఏఐయుకేఎస్ రాష్ట్ర నాయకులు కమ్మకోమటి నాగేశ్వరరావు ఉన్నారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) తిరుమలాయపాలెం మండల కమిటీ సోమవారం తిరుమలాయపాలెం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ప్రజావాణిలో డిప్యూటీ తాసిల్దార్ సుధీర్ కి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏ ఐ యు కె ఎస్) తెలంగాణ రాష్ట్ర నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రానికి రావలసిన 9.91 లక్షల మెట్రిక్ టన్నుల యూరి యా సరఫరా లో కేంద్ర ప్రభుత్వం కావాలని కోతలు విధిస్తూ వస్తుంది. ప్రస్తుతం పంటలన్నీ ఖాతా పూత దశ లో ఉన్నాయి. ఇటువంటి తరుణంలో రైతాంగానికి యూరియా అందకుంటే పంటల దిగుబడి తగ్గి రైతాంగం తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తోబూసలాటలతో రైతాంగాన్ని బలి చేయవద్దని, విజ్ఞప్తి చేస్తున్నాం. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అమెరికా దేశంతో పరస్పర వాణిజ్య ఒప్పందాల పేరుతో చేసుకున్న 11% సుంకాన్ని ఎత్తివేయడాన్ని యావత్ రైతాంగం నిరసన తెలుపుతుంది. రైతుల కి అవసరమైన యూ రియాని వెంటనే పంపిణీ చేయాలి. అమెరికా భారత్ పరస్పర వాణిజ్య ఒప్పందాల్లో భాగంగా పత్తిపై ఎత్తివేసిన 11% సుంకాన్ని పునర్దించాలి. పత్తి పంటకు కనీసం మద్దతు ధర 10,0075 రూపాయలు నిర్ణయించాలి. రైతులు పండించిన అన్ని పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు రైతాంగం పండించిన అన్ని పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన రైతాంగానికి ఎకారాకి ఒక్కంటికి 50,000 రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి. పోడు వ్యవసాయదారులపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలను ఆపాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసిన విధంగా పోడు రైతులందరికీ పట్టాలు ఇవ్వాలి. పంటలన్నిటికీ ఫసల్ బీమా యోజన వర్తింపజేయాలి. వరి ధాన్యానికి బోనస్ వెంటనే ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం తిరుమలాయపాలెం మండల అధ్యక్ష కార్యదర్శులు పులుగుజు వెంకటస్వామి. గోకినపల్లి వెంకన్న. పాలేరు డివిజన్ అధ్యక్షుడు బానోతు శంకర్. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రేపాకుల శివలింగం. తిమ్మిడి హనుమంతరావు. ఏఐపీకేఎంఎస్ పాలేరు డివిజన్ అధ్యక్షుడు సోమనపల్లి వెంకటేశ్వర్లు. పి ఓ డబ్ల్యు పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజిని. రైతు సంఘం నాయకులు పుసులూరి గిరిబాబు. తాత హనుమంతరావు. బండి వీరయ్య. పోలే పొంగు ఉప్పలయ్య. సతీష్. మెట్టు రవి. వీరబాబు. తోకల సీతారాములు. సుభద్ర. పరిక పల్లి మధు. నరేష్. దారమల వెంకన్న. పప్పుల వెంకన్న. సర్దార్. కార్తీకు. ఊడుగుల మధు. తదితరులు పాల్గొన్నారు.

## పాలధార గద్దర్ యాదిలో పాట అనే పాటల పుస్తకంలో కొమ్ము రమేష్ పాట



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి :** గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ హిమాయత్ నగర్ ముగ్దుం భవన్. పాలధార గద్దర్ యాదిలో పాట అనే పాటల సంకలనంను ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం, ప్రొఫెసర్ కాసిం, అల్లం నారాయణ ప్రముఖుల చేతులు మీదుగా ఈ పాటల పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. తిరుమలాయపాలెం మండలం తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి, కవి, రచయిత, గాయకులు కొమ్ము రమేష్ రాసిన పాట పాలధార గద్దర్ యాది లో అనే పుస్తకంలో ముద్రించడం జరిగింది. గద్దర్ ఫౌండేషన్ సూర్యం సారధ్యంలో ఈ సంకలనం రూపొందించుకుంది ప్రజాయుద్ధ నౌక మా గద్దర్ అన్న ఓ ప్రజా సమస్యలపై పోరాటపాటవో అనే పాటను కొమ్ము రమేష్ రాశారు. ప్రముఖ కవుల రచయితల సరసన ఈ పాటకు చోటు దక్కటం నా అదృష్టంగా భావిస్తున్నానని కొమ్ము రమేష్ అన్నారు నా ఎదుగుదలకు సహకారాన్ని ఇచ్చిన నా శ్రేయోభిలాషులు కళాకారులు మిత్రులకు ఆత్మీయ స్నేహితులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు రానున్న రోజుల్లో మరిన్ని పాటలు రాస్తానని ఈ పాట నాపై మరింత బాధ్యతను పెంచిందని కొమ్ము రమేష్ మాట్లాడారు ఈ పాటే కాదు గతంలో ప్రస్తుత ప్రభుత్వాలపై సంక్షేమ పథకాలపై కొమ్ము రమేష్ పాటలు రాసి పాడాను అన్నారు. కొమ్ము రమేష్ పాట ముద్రించడం పట్ల తోటి కళాకారులు రచయితలు కొమ్ము రమేష్ ని అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## భక్తిశ్రద్ధలతో అమ్మవారి పూజలు



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీలోని బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి. నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా వెంకటగిరి గ్రామానికి చెందిన పసుపులేటి నాగయ్య గురుస్వామి ఆధ్వర్యంలో అమ్మవారి మాలలు వేసి భక్తిశ్రద్ధలతో మొదటిరోజు బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయాలలో,మండపాలలో ప్రత్యేక పూజలు అభిషేకాలు కలశ స్థాపన కార్యక్రమాలను అర్చకులు వేదమంత్రాలతో నిర్వహించారు.అమ్మవారికి ఈ తొమ్మిది రోజులు పాటు జరిగే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కుంకుమ పూజ కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు, జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా కలెక్టరేట్ లో బతుకమ్మ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక బతుకమ్మ సంబరాల్లో భాగంగా సోమవారం రెండోరోజు కలెక్టరేట్ లో సంక్షేమ శాఖలచే అటుకుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు, జిల్లా అధికారులతో కలిసి బతుక మ్మ సంబరాల్లో పాల్గొన్నారు.ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ తదితర సంక్షేమ శా ఖల ద్వారా చేపట్టిన అటుకుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా బతుకమ్మ లు పే ర్చి ఆడుతూ, పాడుతూ తెలంగాణ సంస్కృతి చాటి చెప్పే విధంగా వైభవంగా వే డుకలు జరిపారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మన సంస్కృతి ప్రతిబింబించేలా ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్.విజయలక్ష్మి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, మైనారిటీ శాఖ ఆర్సిఓ అరుణకుమారి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత,అధికారులు, పెద్ద ఎత్తున ఉద్యోగులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ బోర్డు లో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి

- బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముదాం శ్రీనివాసరావు



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర వెల్ఫేర్ బోర్డులో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఖమ్మం జిల్లా కార్యదర్శి ముదాం శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వెల్ఫేర్ బోర్డు లో జరిగిన అవినీతిని వెలికితీయాలని కోరుతూ సోమవారం ఖమ్మం రూరల్ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్ కు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముదాం శ్రీనివాసరావు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో దిక్కుమొక్కు లేని ట్రెయిల్ బ్లేజర్ అనే ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీకి 346 కోట్లు రూపాయల నిధులు మంజూరు చేయడం సిగ్గుచేటన్నారు.ఆ కంపెనీ మూలధనం కేవలం మూడు కోట్ల రూపాయలు మాత్రమేనని,అటువంటి కంపెనీకి వెల్ఫేర్ బోర్డుకు సంబంధించిన 346 కోట్ల రూపాయలను రెండు రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించడం దుర్మార్గమైన చర్య అన్నారు.వెంటనే ఆ నిధులను వెల్ఫేర్ బోర్డులో తిరిగి జమ చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులు చెమటోడ్చి సంపాదించిన సొమ్మును బీమా రూపంలో దాచుకుంటే,ఏసీ గదుల్లో కూర్చున్న పెద్దలకు కోట్ల రూపాయలు అప్పనంగా అప్పగించడం హేయమైన చర్య అన్నారు.ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని వెల్ఫేర్ నిధులను తిరిగి వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలని డిమాండ్ చేశారు,లేని పక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. పెండింగ్లో ఉన్న అన్ని రకాల క్లెయిమ్ లను పరిష్కారం చేయాలన్నారు. కార్మికులను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వమైనా ఎక్కువ కాలం మనుగడ సాధించలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు దోనోజు లక్ష్మయ్య,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు,యూనియన్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మేడికొండ నాగేశ్వరరావు, యూనియన్ నాయకులు పూరెల్లి రాములు,కాసాని వెంకన్న,సారిక లింగయ్య, చెరుకుపల్లి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మండలంలో క్షేత్ర పరిశీలన చేసిన ఎండీ తాజుద్దీన్





**తల్లాడ, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని బిల్లుపాడు అన్నారుగూడెం గ్రామంలో సోమవారం వ్యవసాయ అధికారులు ఎండి తాజుద్దీన్ సోమవారం క్షేత్ర పరిశీలన చేశారు.రైతులు తమ నేరుగా వెద జల్లిన వరి పొలాల్లో దొంగ వరి అనే కలుపు ఎక్కువ ఉన్నదని చెప్పారు. క్షేత్ర పరిశీలనలో నేరుగా వెద జల్లిన పొలాల్లో దొంగ వరి అనే కలుపుకొన్ని చోట్ల ఎక్కువగానూ,కొన్ని చోట్ల తక్కువగా ఉన్నట్లు గమనించారు. ఈ సమస్య తల్లాడ మండలంలోని నేరుగా వెద జల్లిన పద్ధతిలో వేసిన కొన్ని గ్రామాల్లో మాత్రమే ఉన్నదని మిగతా చోట్ల ఎక్కడ ఈ సమస్య లేదని వివరించారు.సాధారణంగా నేరుగా వెద జల్లిన పద్ధతిలో పంట విత్తిన మొదటి 45 రోజుల వరకు కలుపు లేకుండా జాగ్రత్త వహించాలి. లేనట్లయితే పంట దిగుబడులు గణనీయంగా తగ్గుతాయి కలుపు నివారణ కొరకు ఒక ఎకరానికి పెండిమిథలిన్ 30 1.2 లీటర్ కలుపు మందును 200 లీటర్ నీళ్లలో కలిపి విత్తిన 48 గంటల లోపు తేమ ఉన్నప్పుడు మాత్రమే పిచికారి చేయాలి తరువాత విత్తిన 15 నుంచి 20 రోజులకు కలుపు ఉధృతి నీ బట్టిట్రయా ఫామోన్+ఎథాక్సీ సల్ఫ్యూరాన్ కలిపి ఉన్న కలుపు మందును 90 గ్రాములు /ఎకరాకు లేదా పెనాక్సులం+ సెహ్లోపాప్ బ్యూటైల్ కలిపి ఉన్న మందును 800//, లేదా బిస్ పైరీబాక్ సోడియం 100నుండి 120/మందునుకలుపు 2 నుండి 3 ఆకుల దశలో పిచికారి చేసుకోవాలనీ సూచించారు. వారి వెంట రైతులు పాల్గొన్నారు.

# జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మిషన్ భగీరథ కార్మికులు

- మూడు నెలలుగా జీతాలు లేక కుటుంబ పోషణ భారంగా మారింది. మిషన్ భగీరథ సిబ్బంది



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం లో మూడు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మిషన్ భగీరథ కార్మికులు సోమవారం ధర్నాకు దిగారు. కుటుంబాలను పోషించుకోవడం కష్టమైపోగా, అద్దె, పిల్లల చదువు ఖర్చులు, వైద్య వ్యయాలు భరించలేని పరిస్థితి నెలకొన్నందున తక్షణ చర్యలు తీసుకుని జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తిరుమలాయపాలెం మండలంలో పనిచేస్తున్న మిషన్ భగీరథ వర్కర్లు ఆందోళన చేపట్టారు. ప్రతిరోజు కష్టపడి పని చేస్తున్నా మూడు నెలలుగా జీతాలు రావడం లేదు. ఇంట్లో చిన్న చిన్న పిల్లలున్నారు, అద్దెదారుల ఒత్తిడి ఉంది, బజార్లో సరుకులు కొనే స్థితి లేదు. మేము పని చేస్తున్నామా లేక ఉచిత సేవ చేస్తున్నామా అన్న సందేహం వస్తోంది" అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు శుద్ధమైన తాగునీరు సరఫరా అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం తరచూ చెప్పుకుంటున్నా, దాన్ని నడిపిస్తున్న కార్మికులు మాత్రం వేతనాల కోసం ఆందోళన చేయాల్సిన పరిస్థితి రావడం పట్ల కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కార్మిక సంఘం నేతలు దామల్ల భరత్, పల్లి ఉపేందర్, పసలాది అన్వేష్ మాట్లాడుతూ, "ప్రాజెక్ట్‌లో కష్టపడుతున్న వర్కర్లే జీతాలు లేక జీవనోపాధి కోసం రోడ్లపైకి రావడం దారుణం. తక్షణమే వేతనాలు విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం" అని హెచ్చరించారు. ధర్నా ప్రదేశానికి చేరుకున్న కొందరు ప్రజా ప్రతినిధులు కూడా కార్మికుల సమస్యలను వినిపించారు. "మిషన్ భగీరథ ప్రాజెక్ట్ రాష్ట్ర గర్వకారణం. దాన్ని నిలబెట్టేది వర్కర్లే. వారికి జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం సరైంది కాదు. ప్రభుత్వమే వెంటనే జోక్యం చేసుకుని బకాయిలను చెల్లించాలి" అని వారు పేర్కొన్నారు. జీతాల సమస్య పరిష్కారం అయ్యే వరకు తమ ఆందోళన కొనసాగిస్తామని కార్మికులు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది వర్కర్లు ఈ ధర్నాలో పాల్గొనగా, పరిస్థితిని అర్థం చేసుకుని ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు. మిషన్ భగీరథ జేఏసీ వర్కర్లు జీతాల ఇవ్వక పై అధికారులకు తెలియపరిచిన మూడు నెలలు కావస్తున్న కూడా ఇంతవరకు జీతాలు ఇవ్వలేదని, ధర్నాకు దిగిన వర్కర్లపై బెదిరింపులకు దిగుతున్నారు కేసులు పెడతామని బెదిరిస్తున్నారు మిషన్ భగీరథ వర్కర్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దామెల్ల భరత్, పల్లి ఉపేందర్, ఎస్.కె సైదు మీరు, మల్లికార్జున్, రవి, పసలాది అన్వేష్, వెంకన్న, శ్రీను, నాగేశ్వర రావు, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# వరి పంట పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు. వాణి

**పాలేరు ఆర్సి సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలంలోని ఎర్రగడ్డ తండా, దుబ్బ తండా గ్రామాలలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశించిన వరి పొలాలను మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందనీ, ఈ తెగులు ఆశించినప్పుడు ఆకుల పైన పసుపు రంగు మచ్చలు ఏర్పడి, అంచుల వెంబడి అలల మాదిరిగా ఎండిపోవడం జరుగుతుందనీ,ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలనీ సూచించారు.ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలనీ, ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా



లేదా అగ్రిమైసిన్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ సూచించారు.అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులనుపిచికారిచేయరాదనీ,ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును ఎకరానికి 15-20 కిలోలు వేయాలనీ, పొలంలో పాత నీరు తీసి కొత్తనీరు పెట్టడం చేపట్టాలనీ ,ఈవిధంగా చేయడం ద్వారా ఈ తెగులును అరికట్టవచ్చు అని తెలిపారు. రైతులు పాల్గొన్నారు.

# రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు

- ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న చిలుముల కిరణ్ రెడ్డి, తేజశ్రీ దంపతులు

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదిక సమీపంలో రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. ప్రత్యేక పూజ కార్యక్రమంలో చిలుముల కిరణ్ రెడ్డి, తేజశ్రీ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిరణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా ఆశ్వయుజ మాసంలో జరిగే ఈ పండుగకు హిందువుల మతపరమైన, సాంస్కృతికంగా ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉంది. శక్తి స్వరూపిణిగా పూజించే అమ్మవారిని భక్తులు తమ కోరికల సాధన కోసం ప్రత్యేక పూజలు చేయడం ఇక్కడి సంప్రదాయం. అమ్మవారి మహిమను స్మరించడమే కాకుండా,



భక్తి, ఐక్యత, సాంప్రదాయం అనే మూడు విలువలను సమాజంలో ప్రతిష్ఠింపజేస్తాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కిరణ్ రెడ్డి, కుమార్, రమేష్, వెంకటేష్, మహేష్, సాయి కృష్ణ, మహేష్, రాంబాబు, రాజేష్, రవి, రాజేష్, పాలిథియా అశోక్, లోక, వినోదు, యశ్వంత్, జస్వంత్, బబ్లు, ఈమడబోయిన మహేష్, రమాకాంత్, విష్ణు, దుంపల నవీన్, దోమల రమేష్, దాసు, నవీన్ పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా పై నియంత్రణ చర్యలు - కల్లూరు ఎస్సై




**కల్లూరు సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:** ఆంధ్ర నుండి తెలంగాణ రాష్ట్రానికి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా దందాకు పాల్పడుతున్న అక్రమ దారుల పై చర్యలు తీసుకున్న కల్లూరు ఎస్సై డి హరిత. సోమవారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని చంద్రుపట్ల రోడ్లో ఉదయం సుమారు 08:30 కు నమ్మదగిన సమాచారం మేరకు ఏపీ నుండి ఎటువంటి అనుమతి లేకుండా కల్లూరుకు అక్రమ ఇసుక లోడుతో వచ్చిన టీ ఎస్ -08-యు జె-0444 అను నెంబర్ గల ట్రిప్పర్ను సీజ్ చేశారు. డ్రైవర్ చలమల స్వామి తండ్రి పేరు నరసింహారావు వయస్సు 40 సంవత్సరాలు వృత్తి డ్రైవర్, నివాసము: కీసర గ్రామం కంచికచర్ల మండలం ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము మరియు ఓనర్ కంచేటి గోపాలకృష్ణ తండ్రి: సాంబశివరావు, 32 సం, కమ్మ, నివాసము: కొత్తపాలెం గ్రామం చందర్లపాడు మండలం ఎన్టీఆర్ జిల్లా, ఏపీ లను అదుపులోకి తీసుకుని విచారించగా ఏపీ పర్మిషన్ తీసుకున్న ఏపీ లో అమ్మితే టన్నుకు కేవలం 600/-రూపాయలు మాత్రమే వస్తున్నాయని, ఆంధ్రాకి బార్డర్లో ఉన్న తెలంగాణ రాష్ట్రంలోని కల్లూరుకు తీసుకొని పొమ్మని, అచట అయితే టన్నుకి రూ1100-1500/- వస్తాయి కల్లూరుకు వచ్చినామణి చెప్పగాన, అనుమతిలేకుండా తెలంగాణ లోకి ప్రవేశించడం నేరము కాబట్టి అట్టి ట్రిప్పర్ లారీ టీఎస్-08-యూజే -0444 ని ఇసుక సుమారు 35 టన్నులు తోసహా సీజ్ చేశారు.

# కార్పొరేటర్ పసుమర్తి జన్మదిన వేడుకలు

- జై వాసవి జై జై వాసవి



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** సోమవారం ఏకైక ఆర్యవైశ్య కార్పోరేటర్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతూ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ మన 36 డివిజన్ కార్పొరేటర్ ఖమ్మం వాసవి క్లబ్ అధ్యక్షుడు పసుమర్తి రామ్మోహన్ రావు జన్మదినం సందర్భంగా పొట్టి శ్రీరాములు రోడ్డులో ఇంటిముందు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్బిఐటి విద్యాసంస్థల చైర్మన్ గుండాల కృష్ణ, వి యన్ డైమండర్ కే సి జి ఎఫ్ కె కడవెండి శ్రీనివాస్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ పసుమర్తి నాగలక్ష్మి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకి పుట్టినరోజునాడు అన్నదానం చేయడం మరియు అన్ని దానాల్లో కన్నా అన్నదానం చాలా గొప్పది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఖమ్మం సెక్రటరీ వెచ్చా కృష్ణమోహన్ ట్రెజరర్ పసుమర్తి శ్రీనివాసరావు గాంధీ చౌక్ వాసవి క్లబ్ అధ్యక్షురాలు గన్నారం వాసవి వెచ్చ వీణ ధనారపు లక్ష్మీ భవాని శ్రీదేవి పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వైద్య శిబిరం

**ముదిగొండ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 22:** ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ శక్తి వంతమైన కుటుంబ కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు నిర్వహించిన ప్రత్యేక కంటి వైద్య శిబిరంలో డాక్టర్ పుల్లయ్య కంటి వైద్య నిపుణులు( సి యచ్ సి నెలకొండపల్లి)వైద్యాధికారి డాక్టర్ అంకం అరుణాదేవి పాల్గొన్నీ దాదాపు 62 మంది మహిళలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి రక్త పరీక్షలు చేసి మందులు అందజేశారు, ఈ కార్యక్రమం లో ఆయుష్ హోమియో వైద్యాధికారి నస్రీన్ జహాన్, సి యచ్ ఓ మధుసుధణరావు ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయినరామారావు సూపెరవైజర్స్ లత,పద్మావతి స్టాఫ్ నర్స్ కుమారి, శారద, అప్తమాలీక్ ఆసిటెంట్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

